అడల్ట్స్ ఓన్లీ కథ A

# సైగల్లై రగిలినది

**తిరువాయపాటి రాజగోపాల్**

అది పగలో, రేయో తెలీడం లేదు!

ఫస్ట్ ఫ్లోర్‌లోకి వెళ్లడానికి మెట్లెక్కుతున్నాను. మెట్లమీదకి విస్తరించుకున్న పారిజాతపు కొమ్మలు ఒరుసుకున్నాయి. కొన్ని పూలు భుజాలమీద, ఇంకొన్ని జేబులోనూ పడ్డాయి. పరిమళం గుప్పుమంది. తలుపు తట్టాను. అది మా ఇరువురికే తెలిసిన ఒక సుతారమైన శబ్దం. తలుపు తెరుచుకుంది. లోపల శుభ్రమైన నైటీలో, ఉంగరాల జుత్తు ఒదులుగా జారవిడుచుకుని, పెదవుల మీద చిరునవ్వూ, కళ్లలో ఆహ్వానమూ జారుస్తూ పినాకిని!


నన్ను లోనికి అనుమతించి తలుపు మళ్లీ గడియ పెట్టి మూసిన తలుపుకి వీపు చేర్చి అలాగే నిలుచుంది పినాకిని.

రెండు క్షణాలు పినాకినికేసి నిశ్చలంగా చూసి రెండు చేతులూ సాచి కౌగిలికి రమ్మని కళ్ళతోనే పిలిచాను.

''నే రాను..'' అంది తెచ్చిపెట్టుకున్న బింకంతో.

''రావా?'' అన్నాను రెట్టిస్తూ.

''రాను'' అంది చిలిపిగా కనురెప్పలు కదిలిస్తూ.



''ఎందుకనో?'' అన్నాను.

''నువ్వు ఎక్కడెక్కడో చేతులు వేసి తడుముతావు'' అంది మూతి విరుస్తూ.

''ఎక్కడెక్కడో అంటే? ...వివరాలు కావాలి''

''సిగ్గులేకపోతే సరి'' అంటూ విసవిస నన్ను దాటుకుని లోనికి దారితీసింది.

''సిగ్గంటే?'' అంటూ వెనకనుండి ఆక్రమించుకున్నాను. విడిపించుకునే ప్రయత్నం చెయ్యలేదు పినాకిని. తన్మయంగా కళ్లు మూసుకుని తల వెనక్కి, నా గుండెల మీదకి వాల్చింది. పినానికి నల్లటి, ఒత్తయిన, ఉంగరాల జుట్టు మా మధ్య పట్టులా పరుచుకుంది. నా ఊపిరి పినాకిని చెంపల మీదకి జారుతోంది. నా పదివేళ్లూ సంకెల వేసి పినాకిని నాభి క్రిందగా ముడివడి బిగుసుకుంటూ తనని పూర్తిగా నాలో సంలీనం చేసుకునే వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాయి. పినాకిని శ్వాస భారమౌతోంది. చటుక్కున పెదవుల మీద పెదవులు అద్దాను. పినాకిని అందమైన నోరు విడివడి నాలుక వెచ్చగా తగిలింది. శరీరంలో విద్యుత్తు ప్రవహించినట్లు అణువణువూ రోమాంచితమైంది. పినాకిని తీయగా మూలుగుతోంది. కాలం స్తంభించింది కాబోలు.. క్షణాలు, నిముషాలు, యుగాలు దొర్లిపోతున్నాయి. ఒళ్లంతా చెమటపడుతోంది.

చుట్టూ నిశ్శబ్దం...
ఫ్యాన్ ఆగిపోయింది.
చీకటి...

కళ్లు తెరిచి చటుక్కున లేచి కూర్చున్నాను..గడియారం వంక చూశాను. తెల్లవారుజాము 2.40.

పన్నెండేళ్ల క్రిందటి వాస్తవం వేజారి స్వప్నమై నన్ను పలకరిస్తూ, పులకరింపజేయడం ఇది ఎన్నోసారో నేను లెక్క పెట్టలేను. లెక్కపెట్టేస్తే మళ్లీ స్వప్నంగానైనా పునరావృతం కాదేమోనని నా భయం!

★ ★ ★

## మెరుపుతీగ

ఇప్పుడంతా మల్లికా షెరావత్ గురించే చెప్పుకుంటున్నారు. సిఎన్ఎన్ ఛానెల్ నిర్వహించిన ఓ సర్వేలో ఈభామ అందర్నీ ఆకట్టుకుంటోందని వెల్లడైంది. అమెరికాలో అత్యధికులు వీక్షించే ఈ ఛానెల్ ప్రజాభిప్రాయాన్ని సేకరించి ఈ ఫలితాల్ని వెల్లడించింది. యూత్ గుండెల్లో గుబులు రేపుతున్న మల్లికా వయాగ్రా లాంటిదని అంతా కామెంట్ చేస్తున్నారు. ఇదంతా కామనే అంటోంది మల్లికా. ఇలా అందరిచేత పొగిడించుకోవడానికి కూడా పెట్టి పుట్టాలని అంటున్నారామె అభిమానులు.



నాకు సోమశిలలో పోస్టింగు ఇస్తే చాలా అయిష్టంగా వెళ్లి జాయిన్ అయ్యాను. చిన్న ఆఫీసు. నాతో కలిసి పదమూడు మంది. జాయిన యిన రెండు, మూడు రోజుల్లో తోటి ఉద్యోగస్తుల నోళ్లలో పదే పదే వినిపించిన పేరు 'పినాకిని మేడమ్'. సదరు 'మేడమ్' సెలవులో ఉండి నేను జాయిన్ అయిన తరువాత పది రోజులకు కాబోలు ఆఫీసుకు వచ్చారు. ఫార్మల్‌గా పరిచయం జరిగింది. పినాకిని నాకు అప్పుడే కొత్తగా పరిచయమౌతున్నట్టు అనిపించలేదు. ఎవరో పాత స్నేహితురాలిని చాలా కాలం తరువాత కలుస్తున్నట్టనిపించింది.

ఆరోగ్యంగా, శుభ్రంగా, అప్పుడే విరిసిన అడవి పూవులా జీవం ఉట్టిపడుతూ పినాకిని...

''హలో'' అన్నాను పరధ్యానంగా, ఆవిడ కేసి చూస్తూ.

''హాయ్'' అని ముభావంగా వెళ్లిపోయింది.

ఎదురైతే ఎప్పుడూ నా వంక పలకరింపుగా చిరునవ్వు కూడా నవ్వేది కాదు. మిగిలిన అందరితో తుళ్లుతూ మాట్లాడేది. నేను 'గుడ్‌మార్నింగ్' చెబితే అనుమానంగా చూస్తూ ముక్తసరిగా తలపంకించేది.

★ ★ ★

''కొన్నాళ్లు నాతో దూరంగా ఉండడానికి ప్రయత్నించావెందుకు?''

''చూడగానే ఆరో స్పృహ..సిక్త్ సెన్స్..హెచ్చరించింది. ప్రమాదకరమైన మనిషి. జాగ్రత్త సుమా.. అని''

''ప్రమాదమంటే?''

''ఇలా తమరి కౌగిట్లో జారిపడ్డం''

''జాగ్రత్తపడే జారి పడిపోయావేం?''

''ఖర్మ బాగులేకపోతే అంతే'' అంది చిలిపిగా కళ్లు చికిలించి.

''ప్రమాదం జరిగిపోయిందిగా.. ఇప్పుడెలా?''

''ప్రమాదాల్లో ఇంత సుఖం ఉంటుందని ఇంతకుముందు తెలీదు''

ఎడ తెరపి లేకుండా టపాకాయలు పేలుతున్నాయి. దిగ్గున లేచి కూర్చున్నాను. గడియ వంక చూశాను. 2.40 ఇక మళ్లీ నిద్ర పోలేను.

★ ★ ★

''నా బర్త్‌డే మీకెలా తెలిసింది?'' లంచ్‌బ్రేక్‌లో పినాకిని సీరియస్‌గా అడిగింది.

ఆ రోజు ఉదయం పది గంటలకు తన సీట్ దగ్గరకు వెళ్లి కేవలం తనకే వినిపించేత గొంతుతో 'జన్మదిన శుభాకాంక్షలు' అని నేను చెప్పిన మాటకు నాలుగు గంటల తరువాత వచ్చిన ప్రతిస్పందన ఇది.

''నా బర్త్ డే కూడా అదే కాబట్టి'' అన్నాను.

ఒక్క క్షణం ఆశ్చర్యపోయింది.

''అయితే కానివ్వండి. నా బర్త్‌డే మీకెలా తెలిసింది''

''తెలుసుకోవాలనుకున్నాను. తెలుసుకున్నాను''

''ఎందుకు తెలుసుకోవాలనుకున్నారు?''

''ఎందుకో తెలీదు''

''మీకేమైనా పిచ్చా?''

''మీరంటే ఇష్టం''

''ఇష్టం కాదు. అర్థం పర్థం లేని ఆకర్షణ..ఒక జాడ్యం.. ''

''దానికి మీరు ఏ పేరైనా పెట్టుకోండి. మీ

సాన్నిహిత్యం, సాహచర్యం, స్నేహం నాకు కావాలి''

''అంతకంటే పచ్చిగా అందమైన నీ పొందు కావాలి అనకూడదా?''

''నువ్వు అందమైన దానివని భ్రమలో ఉన్నావా?''

పినాకిని హర్ట్ అయింది. ఆ ప్రశ్న ఏ ఆడదాన్నయినా నొప్పిస్తుంది.

''ప్రపంచం కొలిచే కొలతలతో చూస్తే మీరు అందగత్తె కాదు. కానీ నాకెదురైన వాళ్లెవరూ నాకు మీ అంత అందంగా అనిపించలేదు. మీ మాటలో అందం.. ఆలోచనలో అందం.. కదలికలో అందం..''

''మీ ఖర్మ'' అంటూ వెళ్లబోయింది.

''మరి నాకు బర్త్ డే గ్రీటింగ్స్ చెప్పరా..'' అన్నాను.

చురుగ్గా వెనక్కి తిరిగి చూసి,

''చెప్పను'' అంటూ వెళ్లిపోయింది.

★ ★ ★

బాసింపట్టు వేసుకుని కూర్చున్న పినాకిని ఒళ్లో తలవాల్చి జబ్బమీద ఒత్తిగిలి పడుకున్నాను. ప్రేమగా నా జుట్టులోకి వేళ్లు జొనిపింది పినాకిని. పొట్టకి అతుక్కున్న పల్చటి నైటీలోంచి నాభీవలయం స్పష్టంగా తెలుస్తోంది.

నా కుడిచెంపకు పినాకిని పొత్తి కడుపు వెచ్చగా తగుల్తోంది. నాలోని సంస్కారాన్నీ భావుకతనూ మగతనం డామినేట్ చేసే పరిస్థితి ఉత్పన్నమవుతూ వుంది. మనసు స్పందిస్తే ప్రేమ. శరీరం స్పందిస్తే కోరిక. కోరికని కొన్నాళ్లు ఆవలకి నెట్టాలి. రసావిష్కారానికి 'అరంగేట్రం' అనే ముహూర్త నిర్ణయం జరగాలి. లేచి పినాకిని భుజానికి భుజం ఆనించి కూర్చున్నాను.

నేనెందుకు లేచి కూర్చున్నానో గ్రహించి పినాకిని ప్రశంసగా నవ్వింది. ''మీకూ, మా బాబాయికీ దగ్గర పోలికలుంటాయి'' అంది పినాకిని.

పినాకిని ఎడమ భుజం నిమురుతున్న నా చేత్తో బుగ్గగిల్లి ''నువ్వూ నేనూ ప్రేయసీ ప్రియులుగా పుట్టడం ఇది ఎన్నోసారో నాకు లెక్క తెలీడం లేదు'' అన్నాను.

జవాబుగా నామీదకి ఒరిగి బుగ్గమీద ముద్దుపెట్టింది పినాకిని.

ప్రతిగా పినాకిని అధరం మీద దంతక్షతం చేశాను. పినాకిని కల కూజితం చేసింది. ఇరువురం ఏ నక్షత్ర లోకంలోనో పయనిస్తున్న అనుభూతి.

ఎక్కడో రిగ్గు బోర్ వెల్ వేస్తున్న చప్పుడు. దిగ్గున లేచి కూర్చున్నాను. చుట్టూ చీకటి..

సమయం 2-40.

★ ★ ★

''నీకు.. మీకు పెళ్లైనట్టు నాతో ఎప్పుడూ ఎందుకు చెప్పలేదు?''

''అవసరం లేదనుకున్నాను''

''అంటే?''

''జయరాంతో మళ్లీ నేను కలిసి జీవించాల్సి వుంటుందనుకోలేదు''

''ఇప్పుడూ అలాగే అనుకోకూడదా?''

''నా జీవితం గురించిన నిర్ణయాలు ఇష్టం వచ్చినప్పుడు ఇష్టం వచ్చినట్టు తీసుకోవచ్చుగా''

ఈటెలాంటి ఈ మాటకు..

అందునా పినాకినికి నేను ఏం సమాధానం చెప్పగలను? ''ఇక మీరు వెళితే నేను స్నానం చెయ్యాలి''

నిరుత్తరుడనయ్యాను. ఇదే గదిలోకి నేను ప్రవేశిస్తే నా వెనకాలే తలుపుమూసి నన్నల్లుకుపోయిన పినాకిని ఈవిడేనా?

పినాకిని ఆజ్ఞ నాకు శాసనం.

''ఇదే మీరు ఈ ఇంటికి రావడం ఆఖరుసారి కావాలి'' మరో కమ్చీదెబ్బ. ఉండబట్టలేక మరుసటి రోజు ఉదయం వెళ్లి తలుపు తట్టాను.

ఒరగా తలుపు తెరిచి-

''మనిషికి ఒక మాట...'' అని తలుపు మూసింది.

అంతరంగంలో ఎక్కడో తగలరానిచోట దెబ్బ తగిలి గాయమయింది.

''ఇరుసందెలు కదలాడే ఎద ఊయల ఒడిలో
తడి నీడలు పడనీకే ఈ దేవత గుడిలో...
చిరుచేపల కనుపాపలకిది నా మనవీ...
ఓ పాపా... లాలీ.. జన్మకే లాలీ..
ప్రేమకే లాలీ..''

అంటూ నేను మనసూ గళమూ సమ్మేళనం చేసి ఆలపిస్తే..

కళ్లనిండా నీళ్లు నింపుకుని విన్న పినాకిని అనవలసిన మాటేనా ఇది?

నేటికీ పినాకిని నాకొక ప్రహేళిక!

ఆమెతో పరిచయం, సాన్నిహిత్యం, వియోగం ఇప్పటికీ నన్ను దెయ్యాల్లా వేధిస్తూనే ఉన్నాయి.

పాడ్డం మానేశాను. చాతకాదు.

ఊపిరి పీలుస్తున్నానంతే. జీవించడం మానేశాను.

ఒక ప్రాపంచిక సౌకర్యం కోసం, మర్యాద కోసం నామీద భళ్లున తలుపు మూసిన పినాకిని అంటే నాకు కోపం రావడం లేదు. ఏహ్య భావం ప్రయత్నించినా కలగడం లేదు. ఆమెను ద్వేషించగలిగితే నాకు వేదన ఉండదు. ద్వేషం పుట్టడానికి ఏమేం మూలకాలు రంగరించాలో నాకు ఈ పదేళ్లలోనూ తెలిసిరాలేదు.

★ ★ ★

''నువ్వు పెళ్లెందుకు చేసుకోలేదు?'' నాలోని యాంత్రిక నిరాసక్తత గమనించి అడిగింది విజయనగరంలో మోనా అనే సెక్స్ వర్కర్ ఒకసారి.

''వదిలేసి వెళ్లిపోయిన ప్రియురాలిని మరిచిపోలేక'' అన్నాను.

''శారీరకంగా ఎన్నిసార్లు కలుసుకుని వుంటారు మీరు?'' అడిగింది మోనా.

''ఒక్కసారి కూడా లేదు. అదేదో మా పెళ్లి తరువాత జరగాలనుకున్నాను''

''అక్కడే పొరపాటు జరిగింది.. చేరువయిన వెంటనే 'అది' ముగించెయ్యాలి. అప్పుడు నీ గురించి ఆడది మధనపడతది'' అంది మోనా తన సూత్రీకరణ తాను చేస్తూ.

మోనా మాటల్లో నిజమెంతో నిర్ధారించే 'డాటాబేస్' నా దగ్గరలేదు. నాకు తెలిసిన, నేను కోరుకున్న ఒకే ఒక స్త్రీ పినాకిని.. తాను నన్ను లాలించాలనుకున్నాను. పాలించాలనుకున్నాను. వంచించిందో లేదో తెలీక సతమతమౌతున్నాను.

ఈ పదేళ్లలో ఎన్ని రాత్రులు ఏకాంతంగా పినాకినినే స్మరిస్తూ గడిపానో, గడుపుతున్నానో లెక్కలేదు. ఇదొక్కటే సరసమైన కథ. జీవితంలో మరి. ☆

## ఆనందం

**అభిషేక్ బచ్చన్ ఇప్పుడు చాలా హేపీగా ఉన్నాడు. ఎందుకంటే ఎడతెరిపి లేని ఎండాకాలంలాగే ఇప్పుడతను అవకాశాల వెల్లువతో ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. బోనీకపూర్ కొత్త చిత్రం రన్, మణిరత్నం యువ, ఎయిడ్స్ కథాంశంగా రేవతి నిర్మిస్తున్న ఫిర్ మిలెంగే, రాంగోపాల్‌వర్మ నాచ్, సర్కార్ చిత్రాలతో మళ్లీ ఓ వెలుగు వెలగడానికి సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలన్నీ ఎలా పూర్తయి, ఎలాంటి హిట్ లిస్తాయనేది ఇప్పుడు చర్చనీయాంశం.**

